LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి:74 సంచిక:23 6.6.2003 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్. ఉత్తమ సమ్మర్ ఆఫర్

వీకెండ్ డిజర్ట్ ఫెస్టివల్

3Kg ఫ్యామిలీ ప్యాక్ ... 500 మి.లీ. ... పెట్ బాటిల్ పూర్తిగా ఉచితం.

సమ్మర్ స్పెషల్ బిరియాని బొనాంజ

ఆదివారాలు మాత్రమే మ॥ 12 నుండి 3 గం॥ల వరకు

చికెన్ బిరియాని రూ. 210-00

మటన్ బిరియాని రూ. 234-00

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

D.R. UTTHAMA ★★★ HOTEL

# తస్లీమా బాను చావు ఎవరి పాప ఫలితం?

కావలి కచేరిమిట్ట వాసిని, పదహారేళ్ల ముస్లిం యువతి - తస్లీమాబాను మృతి నెల్లూరు పోలీసుల నైతికతను, నిజాయితీని, సమర్థతను ప్రశ్నార్థకం చేస్తున్నది. మే 13తేది ఉదయం, రైల్వే గేటు సమీపంలో పట్టాల మధ్య ఈ సంస్థలు, ఆ అమ్మాయి తల్లిదండ్రులు కలిసి ఆందోళన ప్రారంభించడంతో ఇప్పుడు ఉలిక్కిపడి కేసు దర్యాప్తుకు సిద్ధమౌతున్నది పోలీసు.

తస్లీమా బాను ముందు రోజు రాత్రి 9గంటలకు తన స్నేహితురాలి ఆ పొరపాటు చేసినట్లుంది. తెల్లవారేసరికి పట్టాల మధ్య శవం కన్పించింది. శవం పడివున్న తీరు చూస్తే - అది ఆత్మహత్య కాదని పసిపిల్లవాడికి అర్థమై పోతుంది. శవం రెండు పట్టాల మధ్య వుంది. ముఖం మీద మాత్రం నెత్తుటి మరక



రెండు పట్టాల మధ్య పడివున్న తస్లీమా బాను శవం - ఆ తీరు చూస్తేనే ఇది హత్య అని స్పష్టంగా తెలిసిపోతుంటే ఆత్మహత్యగా చిత్రించడంలో పోలీసుల ఉద్దేశం ఏమిటి?

గమనించి పోలీసుకు ఫిర్యాదు చేశారు. వారు ఎటువంటి ప్రాథమిక విచారణా జరపకుండా - ఆత్మహత్యగా పరిగణించి కేసు ఫైలు మూసేశారు. ఆత్మహత్యకు కారణం పరీక్ష ఫెయిల్ కావడం అని కూడా పోలీసులే నిర్ధారించేశారు. అయితే స్థానిక ప్రజా సంఘాలు, మైనారిటీ దట. మళ్లీ తిరిగి రాలేదు. ఆ అమ్మాయి తండ్రి వజీద్ డిఇఓ ఆఫీసు ఉద్యోగి. రాత్రి పొద్దుపోయిన తర్వాత ఇంటికి వచ్చి, తస్లీమా ఇంట్లోలేని విషయం గమనించి అడిగితే - తల్లి ఏదో సర్దిచెప్పిందట. అర్థరాత్రి అయినా ఇంటికి రాకపోతే తండ్రి కోప్పడతాడని భయపడి ఆమె వంటి మీద గుడ్డలు లేవు. తతిమా శరీర భాగాలపై గాయాలు లేవు.

ఆమెది ఆత్మహత్యే అయితే - రైలు క్రింద పడిన శరీరం నుజ్జు నుజ్జు కావాలి. ఖండఖండాలుగా విడిపోయి చెల్లాచెదురుగా పడాలి. పట్టాలపై రక్తపు

తొరవ 2పేజీలో

# పరగోడుతో ఏమిటీ పాడు రాజకీయం?

వరదలో కొట్టుకపోయేవాడికి చెక్కపేడు మాదిరి, ఎన్నిక రాజకీయం ముంపులో బుడుంగున మునగబోతున్న చంద్రబాబుకు పరగోడు దొరికింది. సర్వరోగ నివారిణి వలె దాన్ని వాడుకోజూస్తున్నాడు. అనంత దరిద్రం తాండవించే అనంతపురం జిల్లా రైతాంగాన్ని మరింత సమస్యల్లోకి నెట్టగలదని భయపడుతున్న ఈ బుల్లి ప్రాజెక్టు వివాదాన్ని తన రాజకీయ సమస్యలను పరిష్కరించే కల్పతరువుగా మార్చుకోజూస్తున్నారాయన.

పరగోడు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న మార్గాలు, చూపుతున్న రాజకీయోత్సాహం - అత్యంత జుగుప్సాకరంగా, ఆందోళనకరంగా వున్నాయి. పరగోడు వద్ద కర్ణాటక నిర్మించతలపెట్టిన ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలన్నిటినీ క్షామంలో నెట్టబోతున్నదని భయపెడుతూ విస్తృత ప్రచారం ప్రారం

తొరవ 7పేజీలో

ముఖ్యమంత్రి గారిచే ప్రతిభ అవార్డు పొందిన సంస్థ   ముఖ్యమంత్రి గారిచే ప్రతిభ అవార్డు పొందిన సంస్థ

ప్రగతి పథంలో పయనిస్తున్న ఓ విద్యాసంస్థ ఘన చరిత్ర

ఎవరెస్టు ఇంగ్లీషు మీడియం హైస్కూల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ

తుంగమూరివారి వీధి, నెల్లూరు. ☎: 5514144, 2344871.

7, 10 తరగతులలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన సంస్థ మరియు యూనిఫైడ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో

స్టేట్ - 3వ ర్యాంకు పొందిన సంస్థ

● 7, 10వ తరగతులకు "ఉచిత ట్యూషన్" ● ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ

10th TOPPERS

540 / 600



CHAITANYA BHARATI

528 / 600



D. KALYANA CHAKRAVARTHI

7th TOPPERS

534 / 600



V. NIKHILESH REDDY

526 / 600



Sd. AHAMED BABU

523 / 600



M.V. SUKESH

L.K.G. నుండి 10వ తరగతి వరకు కంప్యూటర్ విద్య జూన్ 5 నుండి ప్రారంభం

7వ తరగతిలో 20 మంది విద్యార్థులకు, 10వ తరగతిలో 15 మంది విద్యార్థులకు 500 మార్కులు పైబడిన విద్యా సంస్థ.

IIT-JEE, APRJC, Polytechnic అనుగుణంగా 6th Class నుండే విద్యాబోధన

10వ తరగతిలో FIRST CLASS : 81, SECOND CLASS : 17, THIRD CLASS : 4

క. రామారావు కరస్పాండెంట్

వ్యాను సౌకర్యం : వెంకటేశ్వర థియేటర్ ... రంగనాయకులపేట, ... హరనాథపురం, బి.వి.ఎస్. సెంటర్, రూరల్ ఏరియాల్లో ...

బాలబాలికలకు వేరు వేరు హాస్టల్ వసతి కలదు ● L.K.G. నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

MATHS CLUB   SOCIAL CLUB   DRAWING & PAINTING CLUB

ESTD: 1989   Phones: 2341818, 2328760

VEDA VYASA HIGH SCHOOL

(Recognised by the Govt. of A.P.)

Near RTC, Aravinda Nagar, Nellore - 524 003

ముఖ్యమంత్రిగారి "ప్రతిభా అవార్డులు" పొందిన విద్యా సంస్థ



LKG to 10th Admissions are in progress

తెలుగుమీడియం ర్యాంకర్లకు ఫీజులో ప్రత్యేక రాయితీ.

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగుమీడియం అడ్మిషన్లు జరుగుచున్నవి.

హాస్టల్ వసతి కలదు

అడ్మిషన్ టెస్ట్ ప్రతి రోజు ఉ॥ 10గం॥ నుండి 12.30 గం॥ వరకు.

A.P. BALAJI Correspondent

COMPUTER EDUCATION   SCIENCE EXPERIMENTS   ADVENTURE CLUB   PHOTOGRAPHY CLUB

LIBRARY PERIOD   HEALTHY ATMOSPHERE

# సణుగుడు

* పాత్రికేయుల చేతులకు ప్రకటనల సంకెళ్లు!

పాత్రికేయ వృత్తి పరమోత్కృష్ట మైనదని నాకొక పిచ్చి నమ్మకం. డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, పోలీసుల కంటే పాత్రికేయులకే సామాజిక బాధ్యత అధికం. తతిమా వృత్తులలో ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పాలకుల ప్రమేయం,

**డోలేంద్ర**

ధన ప్రభావం, పరిమితులు వుంటాయి. తతిమా వృత్తులలోని వారు ప్రభుత్వ జీతాలపై ఆధారపడాలి. అందువల్ల వారెంత నిబద్ధతతో పని చేయాలనుకున్నా పాలకులు పడనివ్వరు. ఏమీ లేచకుంటే బదలీలతోనైనా భయపెడతారు. ప్రభుత్వం, పాలక వర్గాల ప్రమేయం ఎంత మాత్రం లేని వృత్తి - పాత్రికేయులది. అంతటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు మరెవ్వరికీ వుండవు. పైగా వృత్తిపర నియమాలు, సాంప్రదాయాలు సైతం స్వయం లిఖితం. పాత్రికేయుడ్ని ఏచట్టమూ శాసించలేదు. ఏ న్యాయస్థానమూ నిరోధించలేదు. ఏ శక్తి నియంత్రించలేదు. ప్రెస్ కౌన్సిల్ వంటివి కేవలం మార్గదర్శక సంస్థలే! తప్పు చేయనంత వరకు న్యాయస్థానాలు చేసే మాన నష్టం కేసుల గురించీ భయపడవలసిన అగత్యం లేదు. ఎవరికీ భయపడవలసిన పని లేదు. రాజకీయవాదులు కాని పోలీసులు కాని, ఇతర శక్తులు కాని

కొరవ 7పేజీలో

# తెలుగు నేతల వత్తిడితోనే కేసు నీరు గార్చేస్తున్నారా?

చారికలు కన్పించాలి. కాని అవేవీ లేవు. రెండు పట్టాల మధ్య నిద్రపోతున్నట్లుగా వుంది - పాపమా, పసిపాప!

అదీగాక ఆత్మహత్యే అయితే ఏ అర్ధరాత్రి సమయంలోనో జరిగి వుండాలి. ఆ తర్వాత పొద్దుటి వరకు చాలా రైళ్లు వెళ్లాయి కాబట్టి శవం ఒకచోట కుదురుగా వుండే అవకాశం లేదు.

ఇది ఖచ్చితంగా హత్య; ఎవరో, ఎక్కడో చంపి ఇక్కడ తెచ్చి పడవేసి వుండాలి. అది కూడా - స్థానికులు గమనించడానికి కొద్ది సేపు ముందు మాత్రమే జరిగి వుండాలి. వారు ఎవరు అన్నది ప్రశ్న. తస్లీమా బానును రాత్రి 9గంటల సమయంలో ఫోన్ చేసి పిలిపించిన స్నేహితురాలు రవీనా; తస్లీమాతో సన్నిహితంగా మెలిగే సహ విద్యార్థులు ఆనంద్, శ్రీను - తదితరులను పట్టుకొని విచారిస్తే నిజాలు బయటకు వస్తా

**తస్లీమా బాను**
మొదటి పేజీ కొరవ

యన్నది ప్రజాసంఘాల అభ్యర్థన. అయితే పోలీసు కేసుకు భయపడి రవీనాను ఆమె తల్లిదండ్రులు వూరు దాటించేశారు. తతిమా ఇద్దర్నీ పోలీసు ఏమి విచారించింది బయటకు తెలియడం లేదు.

రవీనా ఇంటి నుంచి కవేరిమిట్ట లోని తన ఇంటికి వచ్చే దారిలో తస్లీమాను ఎవరైనా అపహరించి, అత్యాచారం చేసి, హత్యగావించి వుండవచ్చునన్నది ఒక సందేహం. ఈ రెండు ఇళ్ల మధ్య నిర్మానుష్య ప్రాంతం చాలా వుంది. అందుకు అనుకూలత వుంది కాబట్టి, పైగా కావలిలో ఇటువంటి రౌడీమూక లెక్కువ. స్థానిక తెలుగుదేశం నేతల కుమారులు కొందరు ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో ఆరితేరిన వారని చెప్తారు. వారే ఈ కిరాతకానికి పాల్పడి



ఏ కిరాతకుడి కోరల్లో నలిగిపోయిందో ఈ అమాయక జీవితం?

వుండవచ్చునని ఒక వూహ. అది నిజమో కాదో తేలాలంటే సమగ్ర దర్యాప్తు జరపాలి. ఇప్పటి వరకు పోలీసు ఆ శ్రద్ధ చూపడం లేదు.

రైలు పట్టాల మధ్య శవం కాబట్టి రైల్వే పోలీసులు దీన్ని చేపట్టారు. వారెంత మాత్రం దర్యాప్తు జరపలేదు. ఆ నిర్లక్ష్యానికి కారణం ఏమిటి అన్నది ప్రశ్న. రోజూ రైలు పట్టాలపై శవాలు చూసి, చూసి విసుగెత్తిన వీరు అలవాటు ప్రకారం దీన్ని ఆత్మహత్యగా వ్రాసి, చేతులు దులుపుకున్నారా? లేక ఆ హత్యలో భాగస్వామ్యులైన వారి వత్తిడికి లొంగి కేసును నీరు గార్చడానికి చూస్తున్నారా - అన్నది ఆలోచించాలి. కావలి డిఎస్పీ తొందరపాటు - ఈ రెండో సందేహాన్ని బలపరుస్తున్నది. శవపంచనామా కూడా పూర్తి కాకముందే; సంఘటన జరిగిన స్థలం చూడకుండా; పోస్టుమార్టం రిపోర్టు చదవకుండా ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి దీన్ని ఆత్మహత్యగా ప్రకటించాడు. రైల్వే పోలీసు దర్యాప్తు జరిపే కేసులో ఆయన అత్యుత్సాహం అనుమానాలకు దారి తీస్తున్నది.

ఎస్‌పి గారిని కూడా తప్పుత్రోవ పట్టించారు వీరు. క్రింది పోలీసుల మాటలు విని, సరైన విచారణ లేకుండా ఇది ఆత్మహత్య అని తేల్చి చెప్పారాయన. తమ పోలీసు మీద నమ్మకం లేకుంటే, ప్రైవేట్ డిటెక్టివ్‌ల చేత దర్యాప్తు చేయించుకోండి అని కూడా వ్యాఖ్యానించారట.

ఇదిట్లా వుంటే - రైల్వే ఎస్‌ఐ పుష్పరాజ్ తస్లీమా తండ్రిని కలసి, ఆందోళన విరమించుకొంటే 5లక్షల రూపాయలిప్పిస్తానని రాయబారం నడిపాడని ఒక వదంతి విన్పిస్తున్నది. అదే నిజమైతే ఆ ఎస్‌ఐ ఎవరి తరఫున దూతగా వచ్చాడు? 5లక్షల రూపాయల ఇస్తానన్న వారెవరు? వారితో ఈయనకు లాలూచీ ఏమిటి?

కొరవ 7పేజీలో


# Dr. BEZAWADA GOPALA REDDY WOMEN'S ACADEMY

(Affiliated to S.V. University, Tirupati)

Sri KASTURIDEVI VIDYALAYAM CAMPUS, Dargamitta, Nellore-3. Ph: 2326461.



- ***AN EXCITING JOURNEY TO A DREAM DESTINATION***
  OUR ALUMNI ARE OUR BRAND AMBASSADORS TALK TO THEM, THEY HAVE STORIES TO TELL ABOUT THEIR EXPERIENCES.
- ***WE ARE THE FUTURE***
  YOUR JOURNEY TO AN EXCITING DESTINATION FOR YOUR DAUGHTER'S EDUCATION BEGINS NOW.
- ***LOCATION***
  WITH AN ALLURING AMBIENCE SITUATED IN A VAST EXPANSE OF LUSH GREEN LAWNS AND TALL TREES WHERE THE BIRDS MAKE MUSIC. YOU WILL STEP INTO THE LAP OF MOTHER NATURE IN FULL BLOOM.
- ***INFRASTRUCTURE***
  WELL STOCKED LIBRARY, FULLY EQUIPPED LABS, SPACIOUS CLASS ROOMS. LEARNING CAN BE A PLEASURE.
- ***FOCUSSED FACULTY***
  HEADED BY MR. S. RAGHAVA REDDY, THE FACULTY IS FULLY QUALIFIED AND COMMITTED. THE PERFORMANCE IS REFLECTED IN THE MAGNIFICENT RESULTS DURING THE LAST BATCHES PACKED WITH DISTINCTIONS AND FIRST CLASSES GALORE.
- ***EXTRA ACTIVITIES***
  SPORTS, GAMES, PERSONALITY DEVELOPMENT, ELOCUTION, PAINTING, ROTARACT CONSTITUTE A MAJOR THRUST AREAS THAT UNFOLD THE INNATE TALENT AND SKILLS.

**Dr. BGR BECKONS TO A WORLD OF ACADEMIC EXCELLENCE**

A unit of SRI KASTURIDEVI VIDYALAYAM group which distinguished itself in setting up excellent academic standards in a short duration.

**ADMISSIONS ARE ON...**

**BE THE FIRST TO GET IN....**

**COURSES OFFERED**

1. COMPUTER SCIENCE, MATHEMATICS, PHYSICS
2. COMPUTER SCIENCE, MATHEMATICS, STATISTICS
3. MICRO-BIOLOGY, CHEMISTRY, ZOOLOGY
4. BIO-CHEMISTRY, CHEMISTRY, ZOOLOGY
5. MICRO-BIOLOGY, BIO-CHEMISTRY, ZOOLOGY
6. BIO-TECHNOLOGY, CHEMISTRY, ZOOLOGY

☛ SERVICE IS THE MOTTO OF THIS AGE OLD INSTITUTION.

☛ TRUST US WITH YOUR CHILDREN FOR WE RELY ON EXPERIENCE AND COMMITMENT.

For Applications & Prospectus Contact our office between 9 a.m. to 12-30 p.m. on all working days

**G.V.K. REDDY** *President* **S. RAGHAVA REDDY** *Principal* **J.V. REDDY** *Secretary & Correspondent*

